

RNI: APTEL/2010/36742

న్యూస్ వార్
వార్తా పత్రిక

విలేకరులు కావలెను
తెలుగు భాషపై పట్టు స్థానిక సమస్యలపై అవగాహన కలిగిన ఉత్సాహవంతులైన
యువత యువకులకు జర్నలిస్టుగా పనిచేసేందుకు సదావకాశం
న్యూస్ వార్ దిన పత్రిక
నూతన ఒరవడి ప్రత్యేక కథనాలతో మీ ముందుకు వస్తున్న న్యూస్‌వార్ దిన పత్రికలో
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు,నియోజకవర్గాలు, మండల కేంద్రాలల్లో
వార్తాసేకరణకు విలేకరులు కావలెను ఆసక్తి కలవారు ఈ క్రింది నెంబర్‌ను సంప్రదించండి.
94409 91979

నల్లగొండ | epaper.news war.com | గురువారం 14, మే 2026 | సంపుటి :16 సంచిక :48 | ఎడిటర్: కృష్ణారావు నటవ | పేజీలు : 4 , వెల.2.00



### బలపరీక్షలో నెగ్గిన
# తమిళనాడు సీఎం విజయ్

తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. నేడు జరిగిన బలపరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. ఈ సందర్భంగా మూజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకే, ఐయూఎమ్ఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాసపరీక్షను బహిష్కరించింది.



2 లో..

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..

- రైతులు, రైల్వేలు, పరిశ్రమలకు భారీ ఊతం
- ఖరీఫ్ మద్దతు ధరలకు రూ. 2.60 లక్షల కోట్లు..
- సెమీ హైస్పీడ్ రైల్వేలైన్‌కు గ్రీన్ సిగ్నల్..
- నాగపూర్ అంతర్జాతీయ విమానాశ్రయ ఆధునికీకరణ..
- అభివృద్ధి, మౌలిక వసతులపై కేంద్రం ఫోకస్..
- నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం

వివరాలు 2లో..



ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం ఈరోజు (బుధవారం) ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేంద్రమంత్రులతో ప్రధాని చర్చించారు. ఈ భేటీలో పలు నిర్ణయాలకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో పశ్చిమాసియా సంక్షోభం, పెరుగు తున్న గ్లోబల్ ఆయిల్ రేట్స్, ఇంధన సంరక్షణ, వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ క్లాసెస్, బంగారం కొనుగోళ్ల వాయిదాపై చర్చించినట్లు సమాచారం. అలాగే, ఖరీఫ్ సీజన్ మద్దతు ధరల నుంచి కోల్ గ్యాసిఫికేషన్, రైల్వే ప్రాజెక్టులు, విమానాశ్రయ ఆధునికీకరణ వరకు భారీ కేటాయింపులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.



### సోనియాగాంధీకి
## మళ్లీ అస్వస్థత.. ఆసుపత్రికి తరలింపు

న్యూఢిల్లీ,



కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, ఎంపీ సోనియాగాంధీ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. దీంతో గురుగ్రామ్‌లోని వేదాంత ఆసుపత్రికి ఆమెను తరలించారు. సోనియాగాంధీ ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని ఆసుపత్రి వైద్యులు వెల్లడించారు. ఆమె వెంట కుమార్తె ప్రియాంక, కుమారుడు రాహుల్ గాంధీ ఉన్నారు. ఇటీవల సోనియాగాంధీ తరచూ అస్వస్థతకు గురవుతున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది జనవరి, మార్చి మాసాల్లో ఆమె తీవ్ర ఆరోగ్యానికి గురయ్యారు.దీంతో సోనియాను వెంటనే ఢిల్లీలోని సర్ గంగారామ్ ఆసుపత్రికి తరలించారు. కొన్ని రోజులపాటు చికిత్స అనంతరం ఆమెను ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేశారు. మరికొన్ని సమయాల్లో స్వల్ప అస్వస్థతకు గురైతే.. ఆమెకు ఇంటి వద్దే వైద్యులు చికిత్స అందించిన విషయం విదితమే. ప్రస్తుతం సోనియాగాంధీ రాజ్యసభ సభ్యురాలిగా.. పార్టీ పార్లమెంటరీ బోర్డు చైర్ పర్సన్‌గా ఉన్నారు.

### బండి భగీరథ్‌ను తప్పించే
## అవసరం మాకు లేదు



పోక్సో కేసులో ఆరోపణలు రాగానే అరెస్ట్ చేయాలని.. చట్టం ప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు తప్పవని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని తెలిపారు. బండి సంజయ్ కొడుకు పరారీలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిఖార్సైన కాంగ్రెస్ లీడర్ అని చెప్పుకొచ్చారు.

2

### అపోజిషన్ లీడర్ అంటే
## రబ్బర్ స్టాంప్ అనేది మోదీ భావన: వీహెచ్

మోదీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు(వీహెచ్ ) విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అని మోదీ భావిస్తున్నారని మండిపడ్డారు.

2





## పోలీసుల విచారణకు హాజరుకాని బండి భగీరథ్

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్.. పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది.

2

## లుకౌట్ నోటీసులు జారీ చేయాలి



2

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి పొదుపు సూత్రాలు చెప్పారని.. డబ్బులు మాత్రం ఏపీకి ఇచ్చారని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో కవిత మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని.. ప్రధాని సభా వేదికను బండి సంజయ్ పంచుకోకుంటే బాగుండేదని అన్నారు. ప్రధాని పర్యటనలో కేంద్ర మంత్రి పాల్గొనడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లిందన్నారు.

2

### అల్లు అర్జున్‌నే వదల్లేదు
## బండి భగీరథ్‌ను ఎందుకు వదిలేస్తాం



తప్పు చేస్తే తన కుమారుడిని శిక్షించాలంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తాను అభినందిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. తన చిత్తశుద్ధిని నిరూపించుకునే అవకాశం బండి సంజయ్‌కు వచ్చిందన్నారు. బండి భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాలని బండి సంజయ్‌ను డిమాండ్ చేశారు.

2



## బండి భగీరథ్‌పై పోక్సో కేసు.. కేటీఆర్ సంచలన పోస్ట్

2



## హైదరాబాద్‌లో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ విద్యార్థిని పూజారెడ్డి ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. కాలేజీ హాస్టల్‌లో విద్యార్థిని ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ చదువుతోంది.

# కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు..

- రైతులు, రైల్వేలు, పరిశ్రమలకు భారీ ఊతం
- ఖరీఫ్ మద్దతు ధరలకు రూ.2.60 లక్షల కోట్లు..
- సెమీ హైస్పీడ్ రైల్వేలైన్‌కు గ్రీన్ సిగ్నల్..
- నాగపూర్ అంతర్జాతీయ విమానాశ్రయ ఆధునికీకరణ..
- అభివృద్ధి, మౌలిక వసతులపై కేంద్రం ఫోకస్..
- నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం

ఢిల్లీ, న్యూస్‌వార్ ప్రతినిధి

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన కేంద్ర కేబినెట్ సమావేశం ఈరోజు (బుధవారం) ఢిల్లీలో జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేంద్రమంత్రులతో ప్రధాని చర్చించారు. ఈ భేటీలో పలు నిర్ణయాలకు ఆమోదం లభించింది. ఈ సమావేశంలో పశ్చిమాసియా సంక్షోభం, పెరుగు తున్న గ్లోబల్ ఆయిల్ రేట్స్, ఇంధన సంరక్షణ, వర్క్ ఫ్రమ్ హోమ్, ఆన్‌లైన్ క్లాసెస్, బంగారం కొనుగోళ్ల వాయిదాపై చర్చించినట్లు సమాచారం. అలాగే, ఖరీఫ్ సీజన్ మద్దతు ధరల నుంచి కోల్ గ్యాసిఫికేషన్, రైల్వే ప్రాజెక్టులు, విమానాశ్రయ ఆధునికీకరణ వరకు భారీ కేటాయింపులకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

### ఖరీఫ్ మద్దతు ధరలకు రూ.2.60 లక్షల కోట్లు..

దేశవ్యాప్తంగా రైతులకు మద్దతుగా ఖరీఫ్ పంటల కనీస మద్దతు ధరల (మీస్రా) అమలుకు కేంద్ర కేబినెట్ రూ.2,60,000 కోట్ల కేటాయింపునకు ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం ద్వారా రైతులకు పంటలకు గిట్టుబాటు ధర లభించడంతో పాటు వ్యవసాయ రంగానికి ఆర్థిక భరోసా లభించనుంది.



### పెంచిన ధరలివే..

ఖరీఫ్ పంటలకు మద్దతు ధర పెంపునకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఆయా పంటలకు క్వింటాకు పెంచిన రేట్లు ఇలా ఉన్నాయి.

### కోల్ గ్యాసిఫికేషన్ పథకానికి రూ.37,500 కోట్లు..

దేశంలో బొగ్గు వినియోగాన్ని ఆధునికీకరించేందుకు కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులకు రూ.37,500 కోట్ల కేటాయింపునకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టు ద్వారా దిగుమతి ఇంధనాలపై ఆధారాన్ని తగ్గించడంతో పాటు దేశీయ పరిశ్రమలకు మద్దతు లభించనుంది.

### సెమీ హైస్పీడ్ రైల్వేలైన్‌కు గ్రీన్ సిగ్నల్..

గుజరాత్‌లో సర్కేజీ – ధోలేరా మధ్య సెమీ హైస్పీడ్ డబుల్ రైల్వేలైన్ నిర్మాణానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టుకు రూ.20,065 కోట్ల వ్యయాన్ని కేటాయించింది. రైల్వే కనెక్టివిటీ మెరుగుపడి పారిశ్రామిక అభివృద్ధికి ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుంది.

నాగపూర్ అంతర్జాతీయ విమానాశ్రయ ఆధునికీకరణ..

మహారాష్ట్రలోని నాగపూర్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ఆధునికీకరి ంచేందుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కొత్త సదుపాయాలు, విస్తరణ పనులతో విమానాశ్రయ సేవలు మరింత మెరుగుపడనున్నాయి. దీని ద్వారా ప్రయాణికులకు ఆధునిక సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయి.

### అభివృద్ధి, మౌలిక వసతులపై కేంద్రం ఫోకస్..

ఈ నిర్ణయాలతో వ్యవసాయం, రైల్వేలు, ఇంధన రంగం, విమానయాన రంగాలకు భారీ ప్రోత్సాహం లభించనుంది. దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంలో ఈ ప్రాజెక్టులు కీలక పాత్ర పోషిస్తాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది.

# బలపరీక్షలో నెగ్గిన తమిళనాడు సీఎం విజయ్

ఇంటర్నెట్ డెస్క్: న్యూస్‌వార్ ప్రతినిధి

తమిళనాడు అసెంబ్లీలో సీఎం విజయ్ తన బలాన్ని నిరూపించుకున్నారు. నేడు జరిగిన బలపరీక్షలో 144 మంది ఎమ్మెల్యేలు అధికార టీవీకే పార్టీకి అనుకూలంగా ఓటు వేశారు. మరో 22 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. ఐదుగురు ఎమ్మెల్యేలు తటస్థంగా ఉన్నారు. ఈ సందర్భంగా మూజువాణి ఓటుకు బదులుగా స్పీకర్ సభలో ఒక్కో సభ్యుడి మద్దతు గురించి అడిగి తెలుసుకుని వారి ఓటును నమోదు చేసుకున్నారు. కాంగ్రెస్, లెఫ్ట్ పార్టీలు, వీసీకే, ఐయూఎమ్ఎల్ పార్టీల ఎమ్మెల్యేలు టీవీకేకు అనుకూలంగా ఓటు వేశారు. అన్నాడీఎంకేకు చెందిన పలువురు రెబెల్ ఎమ్మెల్యేలూ విజయ్‌కు మద్దతుగా నిలిచారు. ఇక డీఎంకే ఈ విశ్వాసపరీక్షను బహిష్కరించింది. పార్టీకి చెందిన 59 మంది ఎమ్మెల్యేలు వాకౌట్ చేశారు. దీంతో, సభలో సభ్యుల సంఖ్య తగ్గి మ్యాజిక్ మార్కులో కూడా ఆ మేరకు కోత పడింది. ఈ క్రమంలో బలపరీక్షలో సీఎం విజయ్ సులువుగా నెగ్గారు. ఈ సందర్భంగా సీఎం విజయ్ ప్రసంగిస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. తమ ప్రభుత్వంలో అందరికీ సమాన అవకాశాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ప్రజలను నమ్ముకునే ఎన్నికల బరిలోకి దిగామని గుర్తు చేసుకున్నారు. అన్ని వర్గాలకు తమపై నమ్మకం ఉందని అన్నారు. తమను గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ఇక టీవీకేకు మద్దతిచ్చిన అన్నాడీఎంకే రెబెల్ ఎమ్మెల్యేల తరపున సీనియర్ నేత వేలుమణి మాట్లాడుతూ తాము ఎలాంటి మంత్రి పదవులనూ ఆశించట్లేదని అన్నారు. ప్రలోభాలు చూపించి మద్దతు కూడగట్టాల్సిన అవసరం తమకు లేదని సీఎం విజయ్ ఈ సందర్భంగా బదులిచ్చారు. మరోవైపు, ప్రతిపక్ష డీఎంకే నేత ఉదయనిధి కీలక వ్యాఖ్యలు చేశారు. విజయ్‌ను రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు తిరస్కరించారని అన్నారు. విశ్వాసపరీక్ష సందర్భంగా అన్నాడీఎంకే మద్దతును కొనుగోలు చేసినట్టు ఆరోపణలు ఉన్నాయని అన్నారు. ఇప్పటివరకూ డీఎంకే అమలు చేసిన పథకాలను కొనసాగించాలని కూడా డిమాండ్ చేశారు.

# పోలీసుల విచారణకు హాజరుకాని బండి భగీరథ్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్.. పోలీసుల విచారణకు గైర్హాజరయ్యారు. పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అయ్యింది. స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం ఈ కేసును విచారిస్తోంది. ఇందులో భాగంగా విచారణకు రావాల్సిందిగా భగీరథ్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈరోజు మధ్యాహ్నం 2 గంటలకు పోలీసుల ముందు విచారణకు రావాలని నోటీసుల్లో పేర్కొన్నారు. అయితే సమయం గడిచినప్పటికీ భగీరథ్.. పోలీసుల విచారణకు హాజరుకాలేదు. ఈ కేసుకు సంబంధించిన ఎఫ్ఐఆర్‌లో పలు సెక్షన్లను పోలీసులు జోడించారు. దీనీ 74,75 తో పాటు సెక్షన్ 5 (ఐ) రెడ్ విత్ 6 కింద కేసులు నమోదు చేశారు. బాధితురాలి నుంచి రెండో సారి స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేశారు. తాజాగా నిందితుడిపై తీవ్రమైన లైంగిక దాడి, ముందుగా ప్లాన్ చేసి లైంగిక చర్యలకు పాల్పడినట్లు సెక్షన్ 5 (ఐ)ను కూడా పోలీసులు జతపరిచారు. మరోవైపు ముందస్తు బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టులో బండి భగీరథ్ పిటిషన్ వేశారు. రేపు(గురువారం) ఈ పిటిషన్‌పై హైకోర్టు వెకేషన్ బెంచ్ విచారణ చేయనుంది.

# లుకౌట్ నోటీసులు జారీ చేయాలి

## ప్రధాని సభలో బండి సంజయ్.. ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లిందన్న కవిత

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణకు వచ్చి పొదుపు సూత్రాలు చెప్పారని.. డబ్బులు మాత్రం ఏపీకి ఇచ్చారని తెలంగాణ రక్షణ సేన(టీఆర్ఎస్) అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యానించారు. బుధవారం మీడియాతో కవిత మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుటుంబ సభ్యులు ఆరోపణలు ఎదుర్కొంటున్నారని.. ప్రధాని సభా వేదికను బండి సంజయ్ పంచుకోకుంటే బాగుండేదని అన్నారు. ప్రధాని పర్యటనలో కేంద్ర మంత్రి పాల్గొనడం వల్ల ప్రజల్లోకి తప్పుడు సంకేతం వెళ్లిందన్నారు. బండి సంజయ్ కుమారుడు దేశం దాటి పోకుండా తెలంగాణ పోలీసులు లుకౌట్ నోటీసులు జారీ చేయాలని కవిత అన్నారు. బండి సంజయ్ కుమారుడు తప్పు చేసినట్లు రుజువు అయితే కేంద్ర మంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆడపిల్ల జీవితం నాశనం అయ్యే విధంగా సోషల్ మీడియాలో వీడియోలు పోస్ట్ చేసిన వారిని అరెస్ట్ చేయాలని.. సోషల్ మీడియా అకౌంట్స్ బ్లాక్ చేయాలన్నారు. బాధితురాలి వీడియోలను సోషల్ మీడియాలో షేర్ చేయాల్సిన అత్యుత్సాహం బీఆర్ఎస్ పార్టీకి ఎందుకని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లపై ప్రధాని మోదీ మాట్లాడలేదని టీఆర్ఎస్ అధ్యక్షురాలు అన్నారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు కేంద్ర ప్రభుత్వం జాతీయ హోదా ఇవ్వాలన్నారు. పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు జాతీయ హోదా కోసం కేంద్ర ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి లేఖ రాయాలన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు పోలవరం పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కలిశారని.. పోలవరం ప్రాజెక్ట్‌ను 5 సార్లు సందర్శించారని తెలిపారు. కానీ తెలంగాణ సీఎం రేవంత్ ఇప్పటి వరకు ఒక్కసారి కూడా పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్ట్‌కు వెళ్లలేదని విమర్శించారు. ఏపీ నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటోందన్నారు. తెలంగాణ రక్షణ సేన అధికారంలోకి వస్తే వాటర్ కమిషన్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. చెక్ డ్యామ్‌లు కట్టి నీటి వనరులను సద్వినియోగం చేస్తామని తెలిపారు. ప్రధాని పర్యటనపై బీఆర్ఎస్ ఒక్క మాట మాట్లాడలేదని విమర్శించారు. కులగణనలో ఓబీసీ కాలమ్ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు సాధించడానికి దేశం మొత్తం తిరుగుతామని చెప్పారు. పోలవరం, బనకచర్లపై రిట్ పిటిషన్ వేయనున్నట్లు కవిత తెలిపారు. దీనిపై కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్‌ను కలిసి వినతి పత్రం ఇస్తామన్నారు. నీట్ లాంటి జాతీయ పరీక్ష పేపర్ల లీక్ ఘటన అంశాన్ని కేంద్ర ప్రభుత్వం సీరియస్‌గా తీసుకోవాలన్నారు. విద్యార్థుల జీవితాలతో ఆటలు ఆడుకోవద్దని హెచ్చరించారు. టీఆర్ఎస్ జెండా పండుగలో తాను పాల్గొంటానని తెలిపారు. తెలంగాణ రాజకీయ శూన్యతను భర్తీ చేయడానికి తెలంగాణ రక్షణ సేన పుట్టిందని కవిత పేర్కొన్నారు.

# బండి భగీరథ్‌పై పోక్సో కేసు.. కేటీఆర్ సంచలన పోస్ట్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై పోక్సో కేసు నమోదు అవడం ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్‌గా మారింది. భగీరథ్ తనను లైంగికంగా వేధించాడంటూ బాలిక చేసిన ఫిర్యాదు మేరకు పేట్‌బషీర్‌బాద్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు అయ్యింది. బీజేపీ నేతలు మాత్రం ఈ విషయాన్ని రాజకీయ కుట్రగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. భగీరథ్ కేసుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ.. సోషల్ మీడియా ఎక్స్‌లో సంచలన పోస్ట్ చేశారు. అన్ని విషయాల్లో ఏకరూపత కోరుకునే బీజేపీ.. బంధువుల విషయానికి వస్తే రెండు ప్రమాణాలను పాటిస్తోందంటూ సెటైర్ విసిరారు.

### కేటీఆర్ ట్వీట్..

'ఒక దేశం – ఒక పన్ను.. వన్ నేషన్ – వన్ ఎలక్షన్.. అన్ని విషయాల్లో ఏకరూపత ఉండాలని బీజేపీ కోరుకుంటోంది. కానీ వారి బంధువులను రక్షించే విషయానికి వస్తే.. ఒక పోక్సో చట్టం – కానీ రెండు ప్రమాణాలు. ఒకటి కేంద్ర మంత్రి కొడుకు కోసం, మరొకటి సామాన్యుల కోసం' అంటూ కేటీఆర్ పోస్ట్ చేస్తూ.. చపోక్సో, చబేటీ బచావో అంటూ జతపరిచారు.

# బండి భగీరథ్‌ను తప్పించే అవసరం మాకు లేదు: మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్, న్యూస్‌వార్ ప్రతినిధి

పోక్సో కేసులో ఆరోపణలు రాగానే అరెస్ట్ చేయాలని.. చట్టం ప్రకారం నడుచుకోకపోతే ఇబ్బందులు తప్పవని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మాట్లాడుతూ.. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌ను తప్పకుండా అరెస్ట్ చేస్తారని తెలిపారు. బండి సంజయ్ కొడుకు పరారీలో ఉన్నట్లు తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిఖార్సైన కాంగ్రెస్ లీడర్ అని చెప్పుకొచ్చారు. బండి సంజయ్ కుమారుడి కేసులో ఎలాంటి జాప్యం లేదని వెల్లడించారు. పోక్సో చట్టం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. బండి భగీరథ్‌ను తప్పించే అవసరం తమకు లేదన్నారు. భగీరథ్ విదేశాలకు వెళ్లారని అనుకోవడం లేదని అన్నారు. మోదీని ప్రధాన మంత్రిగా మాత్రమే చూస్తామని పీసీసీ చీఫ్ అన్నారు. ప్రధాని మోదీ ఏదో ఇస్తారని అనుకుంటే ఏమీ ఇవ్వలేదని విమర్శించారు. బీజేపీలో అంతర్గత కుమ్ములాటలు ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ కంటే బీజేపీలో ఎక్కువ గ్రూపు తగాదాలు ఉన్నాయన్నారు. బండి భగీరథ్ కేసులో బాధితురాలికి న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వెనుకంజ వేయదని మహేశ్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో విజయలక్ష్మికి మహిళా కమిషన్ చైర్మన్ పదవి ఇచ్చామని పీసీసీ చీఫ్ తెలిపారు. ఎవరికి వారు తెలంగాణ జాతిపిత అనుకుంటే ఎలా.. జాతిపిత అనే బిరుదు ప్రజలు ఇవ్వాలన్నారు. మాజీ మంత్రి హరీశ్ రావు తెలంగాణ ఉద్యమంలో మొదటి నుంచి ఉన్నారని.. కవిత, కేటీఆర్ తర్వాత వచ్చారని తెలిపారు. తెలంగాణలోనూ ూ×=తో అక్రమాలు చేయాలని బీజేపీ చూస్తోందని ఆరోపించారు. ఎవరి ఓటును వాళ్లు కాపాడుకోవాలని సూచించారు. మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌజ్‌కు పరిమితమై వ్యక్తిగత జీవితానికి అలవాటు పడ్డారన్నారు. రాష్ట్రంలో గతం కంటే ఈసారి ఎక్కువగా పంట దిగుబడి వచ్చిందని మహేశ్ అన్నారు. ధాన్యం కొనుగోలు జరుగుతోందని.. ఎలాంటి ఇబ్బంది లేదని తెలిపారు. గత ప్రభుత్వం చేస్తున్న అప్పులు తీర్చుతూనే అభివృద్ధి చేస్తున్నామన్నారు. బెంగాల్‌లో బీజేపీ ప్రజాస్వామ్యబద్ధంగా గెలవలేదని మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# అల్లు అర్జున్‌నే వదల్లేదు బండి భగీరథ్‌ను ఎందుకు వదిలేస్తాం: కాంగ్రెస్ నేత

హైదరాబాద్,

తప్పు చేస్తే తన కుమారుడిని శిక్షించాలంటూ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను తాను అభినందిస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీ మీడియా కమ్యూనికేషన్ చైర్మన్ సామ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. తన చిత్తశుద్ధిని నిరూపించుకునే అవకాశం బండి సంజయ్‌కు వచ్చిందన్నారు. బుధవారం గాంధీ భవన్‌లో సామ రామ్మోహన్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. కుమారుడు బండి భగీరథ్‌ను పోలీసులకు అప్పగించాలని బండి సంజయ్‌ను డిమాండ్ చేశారు. టాలీవుడ్ హీరో అల్లు అర్జున్‌నే వదలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం బండి సంజయ్



కుమారుడిని ఎందుకు వదిలేస్తుందని ప్రతిపక్షాలను సూటిగా ప్రశ్నించారు. బండి సంజయ్ విషయంలో బీజేపీ నేతలకు, బీఆర్ఎస్ నాయకులు సహకరిస్తున్నారని విమర్శించారు. తనకున్న అధికారంతో ఈ కేసును బండి సంజయ్ తారుమారు చేసే అవకాశముందని సందేహం వ్యక్తం చేశారు. బండి సంజయ్ తన పదవికి రాజీనామా చేసి.. ఈ కేసు విచారణకు సహకరించాలని సామ డిమాండ్ చేశారు. బండి సంజయ్‌కి సొంత పార్టీలోనే వ్యతిరేక వర్గం ఎక్కువైందన్నారు. తప్పు చేసిన వారిని వదిలే సమస్యనే లేదన్నారు. తప్పు చేయనప్పుడు విచారణ ఎదుర్కొనేందుకు భయం ఎందుకు? అంటూ బండి సంజయ్‌ను సామ రామ్మోహన్ రెడ్డి సూటిగా ప్రశ్నించారు.

# అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అనేది మోదీ భావన: వీహెచ్

హైదరాబాద్,

మోదీ ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తోందని ప్రభుత్వ సలహాదారు వీ.హనుమంతరావు(వీహెచ్) విమర్శలు గుప్పించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అపోజిషన్ లీడర్ అంటే రబ్బర్ స్టాంప్ అని మోదీ భావిస్తున్నారని మండిపడ్డారు. సీబీఐ డైరెక్టర్ అపాయింట్మెంట్ విషయంలో అపోజిషన్ లీడర్ అభిప్రాయాన్ని తీసుకోవాలని సూచించారు. ప్రతిపక్ష నేత అభిప్రాయం తీసుకోకపోవడంతో రాహుల్ గాంధీ లేఖ రాసినట్లు చెప్పారు. ప్రధానికి రాహుల్ లేఖ రాయడాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. మోదీకి అనుకూలంగా ఉన్న వాళ్లను సీబీఐ డైరెక్టర్‌గా నియమిస్తారా అని వీహెచ్ ప్రశ్నించారు. భజన చేసే వాళ్లకే మోదీ.. పదవులు ఇస్తున్నారని ఆరోపించారు. రాహుల్ పోరాటానికి తన సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వీహెచ్ తెలిపారు. అంబేద్కర్‌ను, రాజ్యాంగాన్ని బీజేపీ అవమానిస్తోందని మండిపడ్డారు. జనగణనలో బీసీ కాలమ్ లేకపోవడం అన్యాయమన్నారు. ఆర్ఎస్ఎస్ చేతిలో నరేంద్ర మోదీ కీలు బొమ్మగా మారారని దుయ్యబట్టారు. 'సబ్ కా సాథ్.. సబ్ కా వికాస్' అబద్ధమని... బీజేపీ వికాసం మాత్రమే జరుగుతోందని వీహెచ్ వ్యాఖ్యానించారు.

# హైదరాబాద్‌లో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

హైదరాబాద్,

మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ విద్యార్థిని పూజారెడ్డి ఆత్మహత్య తీవ్ర కలకలం రేపుతోంది. కాలేజీ హాస్టల్‌లో విద్యార్థిని ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. కోదాడకు చెందిన పూజారెడ్డి.. మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ కాలేజీలో ఇంటర్ చదువుతోంది. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని.. బెటర్మెంట్ కోసం పరీక్షకు అప్లై చేసుకుంది. నేటి(బుధవారం) నుంచి ఇంటర్ బెటర్మెంట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. పరీక్షలకు హాజరుకావాల్సి ఉండగా రాత్రి హాస్టల్‌లో విద్యార్థిని ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తోటి విద్యార్థుల గమనించి వెంటనే హాస్టల్ వార్డెన్‌కు తెలియజేశారు. విద్యార్థిని ఆత్మహత్యపై హాస్టల్ సిబ్బంది.. పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడకు చేరుకున్న పోలీసులు.. విద్యార్థిని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పరీక్షల ఒత్తిడితోనే ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. విద్యార్థిని ఆత్మహత్యపై కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఎంతో భవిష్యత్తు ఉన్న తమ బిడ్డ ఇలా ఆత్మహత్య చేసుకోవడంపై తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

సంపాదకీయం...

# ద్రవిడ కోటలో కొత్త మొలక

**తమిళనాడు రాజకీయ ముఖచిత్రం దశాబ్దాలుగా ద్రవిడ సిద్ధాంతం, సామాజిక న్యాయం, ప్రాంతీయ అస్తిత్వం చుట్టూ తిరుగుతోంది. డిఎంకె, అన్నాడిఎంకె పార్టీలు ఈ పునాదులపైనే పటిష్టమైన ఓటు బ్యాంకును నిర్మించుకున్నాయి. అయితే, ఇటీవల కాలంలో విజయ్ నేతృత్వంలోని తమిళగ వెట్రి కళగం వంటి కొత్తశక్తులు ఈ వ్యవస్థను సవాలు చేయడం ఒక చారిత్రక పరిణామంగా కనిపిస్తోంది. దీనిని కేవలం ఒక సినీ నటుడి రాజకీయ ప్రవేశంగా చూడటం కంటే, మారుతున్న తమిళ సమాజ ఆకాంక్షలకు ప్రతిబింబంగా అర్థం చేసుకోవాలి. ద్రవిడ పార్టీలు దశాబ్దాలుగా సామాజిక న్యాయాన్ని తమ ప్రధాన ఎజెండాగా మార్చుకున్నాయి. రిజర్వేషన్లు, అణగారిన వర్గాల సాధికారత, హిందీ వ్యతిరేక ఉద్యమాలద్వారా అవి ప్రజల్లో బలంగా నాటుకుపోయాయి. కానీ, ఏ పార్టీ అయినా సుదీర్ఘకా లం అధికారంలో ఉన్నప్పుడు సహజంగానే కొంత ప్రభుత్వ వ్యతిరేకత ఎదురవుతుంది. అవినీతి ఆరోపణలు, వారసత్వ రాజకీయాలు, క్షేత్రస్థాయిలో కేడర్ పెత్తనం వంటి అంశాలు సామాన్యులలో అసహనాన్ని కలిగించవచ్చు. విజయ్ తన టివికె పార్టీ ద్వారా ఈ అసంతృప్తినే పెట్టుబడిగా మార్చుకునే ప్రయత్నం చేశారు. ఆయన తన సిద్ధాంతాల్లో ద్రవిడ వాదాన్ని, జాతీయ వాదాన్ని మేళవించి ఒక కొత్త 'తమిళ జాతీయవాదాన్ని' తెరపైకి తెచ్చారు. .**

ఎంజిఆర్, కరుణానిధి, జయలలిత వంటి వారు వెండితెరపై సంపాదించుకున్న ఆరాధనను ఓట్లుగా మార్చుకోవడంలో సఫలమయ్యారు. విజయ్ ప్రస్తుత తరం యువతలో అపారమైన ఫాలోయింగ్ కలిగిన నటుడు. ముఖ్యంగా మొదటిసారి ఓటు వేసే యువత పాత కాలపు సిద్ధాంతాల కంటే, సమకాలీన సమస్యల పరిష్కారం, నూతన నాయకత్వం కోసం పరితపిస్తున్నారు. డిఎంకె, అన్నాడిఎంకె పార్టీల మధ్య సాగుతున్న దశాబ్దాల పోరాటంతో విసిగిపోయిన ఓటర్లకు టివికె ఒక ప్రత్యామ్నాయంగా కనిపించింది. సామాజిక న్యాయం విషయంలో ద్రవిడ పార్టీల నిబద్ధతను ఎవరూ శంకించలేరు, కానీ ఆ న్యాయం ఫలాలు క్షేత్రస్థాయిలో అందరికీ సమానంగా అందుతున్నాయా అనే ప్రశ్న తలెత్తుతోంది. కొత్త తరం ఓటర్లు కేవలం సంక్షేమ పథకాలపైనే కాకుండా, ఉపాధి అవకాశాలు, పారదర్శక పాలన, ఆధునిక మౌలిక సదుపాయాలపై దృష్టి సారిస్తున్నారు. విజయ్ తన ప్రసంగాల్లో 'సెక్యులర్ సోషల్ జస్టిస్' గురించి మాట్లాడుతూనే, ప్రస్తుత పాలకుల వైఫల్యాలను ఎత్తిచూపడం ద్వారా తటస్థ ఓటర్లను తనవైపు తిప్పుకున్నారు. వారసత్వ రాజకీయాలకు మించిన నాయకత్వ పటిమ ఆ పార్టీలకు అవసరం. టివికె విజయంలో యువత పాత్ర కీలకం. వారసత్వ రాజకీయాల నీడలో పెరిగే పార్టీలకు కొత్త రక్తం, కొత్త ఆలోచనలు దూరమవుతాయి. విజయ్ వంటి కొత్త నాయకుడు ఎటువంటి రాజకీయ నేపథ్యం లేకుండా, కేవలం ప్రజలతో తనకున్న అనుబంధం, యువత ఆకాంక్షలను ప్రతిబింబించే గొంతుకగా మారడంవల్ల పాత కోటలు బద్దలయ్యాయి. ఇతర రాష్ట్రాల్లోని ప్రాంతీయ పార్టీలు కూడా తమ కేడర్‌లో కిందిస్థాయి నాయకత్వాన్ని ప్రోత్సహించకపోతే, అకస్మాత్తుగా వచ్చే కొత్త శక్తుల ముందు నిలబడలేవని అర్థం చేసుకోవాలి. డిజిటల్ విప్లవం, సంప్రదాయేతర ప్రచారంలో ముందుండాలి. టివికె పార్టీ సంప్రదాయ మీడియా కంటే సోషల్ మీడియాను, ముఖ్యంగా యువత ఎక్కువగా ఉండే ప్లాట్ ఫారమ్‌లను అద్భుతంగా వాడుకుంది. క్లిష్టమైన సిద్ధాంతాలను సామాన్యుడికి అర్థమయ్యేలా చిన్న చిన్న వీడియోలు, రీల్స్ ద్వారా చేరువ చేయడం నేటి రాజకీయాల్లో అనివార్యం. కేవలం బహిరంగ సభలు, భారీ ర్యాలీలపైనే ఆధారపడే పాత పార్టీలు, డిజిటల్ యుగంలో ఓటరు నాడిని పట్టుకోవడంలో వెనుకబడిపోతున్నాయి. ఓటరుతో నేరుగా, నిరంతరం సంబంధం కలిగి ఉండే సాంకేతికతను అందిపుచ్చుకోవడం అత్యవసరం. ప్రభుత్వ వ్యతిరేకతను తక్కువ అంచనా వేయకపోవడం, ఏ ప్రాంతీయ పార్టీ అయినా తమ ఓటు బ్యాంకు సురక్షితంగా ఉందని భావించడం ప్రమాదకరం. తమిళనాడులో డిఎంకె, అన్నాడిఎంకెలు రెండూ బలంగా ఉన్నప్పటికీ, ప్రజలు ఒక 'మూడవ శక్తి' కోసం ఎంతగా పరితపించారో టివికె సీట్ల సంఖ్య నిరూపించింది. సామాజిక న్యాయం కోసం పనిచేస్తున్నామని చెప్పుకునే పార్టీలు, అధికార గర్వంతో ప్రజలకు దూరం కాకుండా, నిరంతరం ఆత్మవిమర్శ చేసుకోవాలి. ప్రాంతీయ అస్తిత్వం, ఆధునికతను జోడించడం అవసరం. విజయ్ తన ప్రసంగాల్లో తమిళ భాష, సంస్కృతి గురించి మాట్లాడుతూనే, గ్లోబల్ విజన్‌ను కూడా ప్రదర్శించారు. ప్రాంతీయ పార్టీలు తమ మూలాలను వదలకుండానే, ఆధునిక ప్రపంచానికి తగ్గట్టుగా మారాలి. కేవలం భావోద్వేగపూరితమైన నినాదాలు ఒకప్పటిలా ఓట్లు రాల్చవు; వాటికి ఆచరణాత్మకమైన పరిష్కారాలు కూడా తోడవ్వాలి. టివికె విజయం అనేది దేశంలోని అన్ని ప్రాంతీయ పార్టీలకు ఒక హెచ్చరిక, ఒక అవకాశం. ప్రాంతీయ పార్టీలు తమ ఉనికిని కాపాడుకోగలవు. తమిళనాడులో టివికె విజయం దేశంలోని ప్రాంతీయ పార్టీలకు ఒక శక్తివంతమైన మేల్కొలుపు. దశాబ్దాల చరిత్ర కలిగిన డిఎంకె, అన్నాడిఎంకె వంటి పార్టీలైనా, సిద్ధాంతాలైన కాలానికి అనుగుణంగా మార్చుకోకపోతే ప్రజలు ప్రత్యామ్నాయాల వైపు చూస్తారని ఈ పరిణామం నిరూపించింది. వారసత్వ రాజకీయాలు, అవినీతికి స్వస్తి పలికి, యువత ఆకాంక్షలకు అద్దంపట్టే ఆధునిక రాజకీయ శైలిని అవలంబించడమే ప్రాంతీయ శక్తుల మనుగడకు ఏకైక మార్గం. కేవలం పాత విజయాలను నెమరువేసుకోకుండా, పారదర్శకమైన పాలనను, నూతన నాయకత్వాన్ని అందించినప్పుడే జాతీయ పార్టీల ధాటిని తట్టుకొని ప్రాంతీయ అస్తిత్వాన్ని కాపాడుకోగలమని టివికె ప్రభంజనం స్పష్టం చేస్తోంది. మార్పును ఆహ్వానించే శక్తులే భవిష్యత్తు రాజకీయాల్లో విజేతలుగా నిలుస్తాయి.



# విదేశీ మారక నిల్వలు పెంచడం ఎలా ?

## దిగుమతులు దెబ్బతీస్తుంటే తెలియదా?

## ఎగుమతులను విస్మరించడంతోనే సమస్య

న్యూఢిల్లీ,

మనవిదేశా మారక నిల్వలు పెరగాలంటే ఎగుమతులు పెరగాలి. దిగుమతలు తగ్గాలి. ఈ సూత్రాన్ని పాటించాల్సిన పాలకులు దీనిని పట్టించుకోవడం లేదు. పంటల దిగుబడి పెరుగు తున్నా వాటిని ఆదయ వనరుగా మార్చుకోవడంలో కేంద్రం విఫలం అవుతోంది. విదేశీమారక నిల్వలు తగ్గిపోతుంటే విదేశీ పెట్టుబడిదారులు ఆ దేశంలో తాము పెట్టిన పెట్టుబడులను వెనక్కి తీసేసుకుంటారు. సాధారణంగా 7-10 నెలలపాటు ముడిచమురు దిగుమతులకు సరిపడా విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఉంటే ఆ దేశ పరపతి బాగున్నట్టుగా అంచనా వేస్తారు. 1991లో మన దేశం వద్ద కేవలం 2 వారాలకు సరిపడా మాత్రమే విదేశీ మారక ద్రవ్య నిల్వలున్నాయి. అందుకే మన బంగారాన్ని లండన్‌కి పంపి తాకట్టు పెట్టాల్సిన పరిస్థితి వచ్చింది. ఆనాటి చంద్రశేఖర్ ప్రభుత్వం బంగారం తాకట్టు పెట్టింది. పివి నరసింహారావు ప్రధాని అయ్యాక ఆర్థిక సంస్కరణలు చేపట్టడంతో దేశం దారికి వచ్చింది. తాకట్టు పెట్టిన బంగారాన్ని వడిపంచుకోగలిగాం. దీంతో మళ్లీ మనదేశ ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందంటే ఆ మహానుభావుడి చొరవే కారణం. ఇప్పుడు మోడీ కూడా అలాంటి చొరవ లేదా సంస్కరణలకు దిగాలి. మూడీస్, ఎస్ అండ్ పి, ఫిచ్ వంటి అంతర్జాతీయ సంస్థలు.. ఫారెక్స్ రిజర్వ్ ఎక్కువగా ఉన్న దేశాలకు మంచి రేటింగ్ ఇస్తాయి. ఆ రేటింగ్ ఎంత ఎక్కువ ఉంటే అంత తక్కువ వడ్డీకి అప్పులు లభిస్తాయి. ఒక దేశం విదేశాల నుంచి అప్పు తీసుకోవాలనుకుంటే.. ఆయా దేశాలు సదరు దేశం వద్ద విదేశీ మారక ద్రవ్య నిల్వలు ఎంత ఉన్నాయనే విషయాన్నే చూస్తాయి. ఇప్పుడు మన వద్ద విదేశీ మారక ద్రవ్య నిల్వలు దాదాపు 9 నుంచి 11 నెలలకు సరిపడా ఉన్నప్పటికీ.. పరిస్థితులు మన చేతుల్లో లేవు. పశ్చిమాసియాలో యుద్ధం ఇప్పట్లో ముగిసేలాగా కనిపించట్లేదు. ముడిచమురు ధరల భారంతోపాటు.. ఎరువుల ధరలు కూడా భారీగా పెరిగిపోయే ప్రమాదం కనపడుతోంది. అంటే వాటి దిగుమతుల కోసం చేయాల్సిన ఖర్చు మరింతగా పెరిగిపోయి డాలర్ల రిజర్వు అనుకున్నదానికంటే వేగంగా కరిగిపోయే ముప్పుంది. దీనికితోడు.. మనకు వచ్చే విదేశీ మారక ద్రవ్య నిల్వల్లో ఎక్కువ భాగం గల్ఫ్ దేశాల నుంచి వచ్చేవే. అక్కడున్న భారతీయులు మనదేశంలో ఉన్న తమ కుటుంబసభ్యులకు పంపే డబ్బు కారణంగా విదేశీ మారకం భారీగా పెరిగింది.. యుద్ధం దెబ్బకు అతలాకుతలమైన గల్ఫ్ దేశాల్లో ఉంటున్న మనవాళ్లు పంపే డబ్బు తగ్గిపోతోంది. దీనికితోడు.. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో మన ఎగుమతులకు, తద్వారా మనకు రావాల్సిన డాలర్లకు కూడా ఆటంకం కలుగుతోంది. ఒకవైపు మనకు రావాల్సిన విదేశీ మారక ద్రవ్యంలో కోత పడుతుండగా, మరోవైపు మన వద్ద ఉన్న నిల్వలు కరిగిపోతున్నాయి. 2025-26 బడ్జెట్ అంచనాల ప్రకారం, దేశ జాతీయ రుణం అక్షరాలా రూ.235.4 లక్షల కోట్లు. 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చే నాటికి మన అప్పు కేవలం రూ.54.9 లక్షల కోట్లు మాత్రమే. అంటే, కేవలం పదేండ్ల కాలంలో దేశం చేసిన అప్పు 4.3 రెట్లు పెరిగింది. ప్రతి భారతీయుడిపై సగటున రూ.1.66 లక్షల అప్పు ఉన్నది. జీడీపీలో అప్పు నిష్పత్తి 67 శాతం నుంచి 83.9శాతానికి చేరుకున్నది. భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే ఐదో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ అని పాలకులు గర్వంగా చెప్తుంటారు. 3.73 ట్రిలియన్ల డాలర్ల జీడీపీతో మనం ఆ స్థానంలో ఉన్నమాట నిజమే. కానీ, ఇందులో ఒక పెద్ద మాయ ఉన్నది. ఒక దేశం ఎంత ధనవంతమైనదో చెప్పాల్సింది దాని మొత్తం ఆదాయం కాదు, ఆ దేశ పౌరుడి తలసరి ఆదాయం. దేశ ఆర్థిక శక్తిని తలసరి ఆదాయపరంగా విశ్లేషిస్తే విస్తుపోయే వాస్తవాలు కనిపిస్తాయి. ఆదాయ పంపిణీలో ఇతర అభివృద్ధి చెందిన దేశాలతో పోలిస్తే మనం ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నామని, సంపద కేవలం పైస్థాయిలోనే కేంద్రీకృతమై సామాన్యుడి వరకు ఆశించిన స్థాయిలో చేరటం లేదని గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఒక్క అమెరికన్ సంపాదన మన దేశంలోని 30 మంది పౌరుల మొత్తం ఆదాయంతో సమానం. జనాభాపరంగా మనం పెద్ద దేశం కాబట్టి జీడీపీ పెద్దదిగా కనిపిస్తుంది. కానీ పౌరుడి జీవన ప్రమాణాల విషయానికి వస్తే ఐఎంఎఫ్ లెక్కల ప్రకారం మనం ప్రపంచంలో 136వ స్థానంలో ఉన్నాం. 2014 ఎన్నికల సమయంలో రూపాయి విలువ పడిపోతుంటే అప్పటి పాలక వర్గాన్ని బీజేపీ తీవ్రంగా విమర్శించింది. అప్పుడు డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ రూ.60. ఇప్పుడు అది రూ.94 దాటిపోయింది. పదేండ్లలో రూపాయి విలువ 40శాతం పైగా కుప్పకూలింది. రూపాయి బలహీనపడటం అంటే మనం విదేశాల నుంచి కొనే పెట్రోల్, డీజిల్, వంట నూనె ధరలు పెరగటం. ఈ భారం నేరుగా సామాన్యుడి వంటగదిపై పడుతున్నది. దేశానికి వెన్నెముక వంటి యువత ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో ఉన్నది. ప్రతి ఏటా కోటిన్నర మంది ఉద్యోగ మార్కెట్‌లోకి వస్తుంటే, ప్రభుత్వం సృష్టిస్తున్న అవకాశాలు కేవలం కొన్ని లక్షలు మాత్రమే. ఆర్థిక వ్యవస్థను ప్రక్షాళన చేస్తామని చెప్పి చేపట్టిన నోట్ల రద్దు దేశాన్ని కుదిపేసింది. జీఎస్టీ అమలు ఒకే దేశం ఒక పన్ను అనేది వినటానికి బాగున్నా, దాని సంక్లిష్టమైన స్లాబ్‌లు చిన్న వ్యాపారులకు శాపంగా మారాయి. కోట్లాది చిన్న తరహా పరిశ్రమలు మూతపడ్డాయి. కేంద్రానికి, రాష్ట్రాలకు మధ్య ఆదాయ పంపిణీ గొడవలు నిత్యకృత్యమయ్యాయి. అచ్ఛే దిన్ అనేది కేవలం ఎన్నికల నినాదంగానే మిగిలిపోయింది.





# పారిశ్రామిక ప్రగతిలో సిఐఐది కీలక భూమిక

**పశ్చిమాసియా యుద్ధంతో సంక్షోభ పరిస్థితులు**

**ప్రధాని మోడీ మిషన్ దేశానికి అవసరం**

**అందరం కూడా దానిని అనుసరిస్తే మంచిది**

**సవాళ్లను అధిగమించే సమయం ఇదే**

**సిఐఐ సదస్సులో ఏపి సిఎం చంద్రబాబు**

న్యూఢిలీ

పారిశ్రామిక పురోగతిలో సీఐఐది కీలక పాత్ర అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలతో లక్ష్యాలు చేరుకోవచ్చని వివరించారు. 1990 నాటి ఆర్థిక సంస్కరణల ఫలితాలను ఇప్పుడు చూస్తున్నామని చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ సుస్థిరమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలని మోదీ సూచించారని అన్నారు. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కొన్ని అంశాలతో ప్రధాని మోదీ జాతీయ మిషన్‌ను ప్రకటించారు. ప్రధాని మిషన్‌ను అందరూ ముందుకు తీసుకెళ్లాలి. ఇది ప్రధాని టాస్క్ మాత్రమే కాదు, మనందరిది. సంక్షోభం నుంచి వచ్చిన సవాళ్లను అవకాశాలుగా మలుచుకోవాలి. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. ప్రపంచంపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉందని వెల్లడించారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం భారత్‌పై పడకుండా కేంద్ర ప్రభుత్వం చూసిందని తెలిపారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు.. క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోందని వివరించారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు. భారత ఆర్థికవృద్ధి వేగంగా కదులుతోందని అన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం ఆంధ్రప్రదేశ్ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. భారత పరిశ్రమల ప్రోత్సాహానికి సీఐఐ సరైన వేదిక అని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ, పారిశ్రామిక పురోగతిలో సీఐఐ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ప్రభుత్వాలు ఎకో సిస్టమ్‌ను మాత్రమే సృష్టిస్తాయని, ఇన్నోవేటర్లు, పారిశ్రామికవేత్తలు దీర్ఘకాల ఆర్థిక పరిపుష్టికి దోహదం చేస్తారని తెలిపారు. తనకు జాతీయ, రాష్ట్ర అజెండాలున్నాయని, వాటిని పారిశ్రామికవేత్తలు ప్రోత్సహిస్తారన్న నమ్మకం ఉందన్నారు. 1990 సంస్కరణల మాదిరిగా భారత్ మరో మైలురాయి ముంగిట ఉంది. ప్రస్తుతం ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు, క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోంది. ప్రతిభ, సాంకేతికత, ఆవిష్కరణలు తదుపరి గ్లోబల్ ఎకనమిక్ ఆర్డర్‌ను నిర్ధరిస్తాయి.

# బండి కుమారుడిని తప్పించే యత్నం

**సిట్ విచారణ పేరుతో కాలయాపన**

**మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి విమర్శలు**

నిజామాబాద్,

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు, దీనిపై కాంగ్రెస్ ప్రభుత్వం తీరుపై మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కేంద్రమంత్రి కుమారుడు పరారీలో ఉన్నాడని అనడం హాస్యాస్పదమని అన్నారు. సిట్ విచారణ పేరిట నిందితుడిని సీఎం రేవంత్ రెడ్డి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఒక మైనర్ బాలికకు డ్రగ్స్ ఇచ్చి, మద్యం తాగించి అత్యాచారం చేసినట్లు ఆరోపణలు వస్తున్నా.. పోలీసులు మూడు నెలలుగా ఫిర్యాదు తీసుకోకుండా తాత్సారం చేయడం వెనుక రాజకీయ ఒత్తిడి ఉందని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మీడియాలో వార్తలు వచ్చిన వెంటనే గత్యంతరం లేక పోలీసులు కేసు నమోదు చేశారని తెలిపారు. పోక్సో కేసులో బాధితురాలికి రక్షణ కల్పించాల్సింది పోయి.. ఆమెపైనే హనీట్రాప్ కేసు పెట్టడం దారుణమని మండిపడ్డారు. మైనర్ బాలిక హనీట్రాప్ చేస్తుందా అని ప్రశ్నించారు. బాధితురాలిపైనే రివర్స్ కేసులు పెట్టడం చూస్తుంటే రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఒక్కటేనని అర్థమవుతుందని అన్నారు. బాధితురాలిపైనే రివర్స్ కేసులు పెట్టడం చూస్తుంటే రేవంత్ రెడ్డి, బండి సంజయ్ ఒకటేనని అర్థమవుతోందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, కేంద్రమంత్రి బండి సంజయ్‌ది ఫెవికాల్ బంధమని విమర్శించారు. వీళ్లిద్దరూ కలిసి వ్యాపారాలు చేస్తున్నారని, కుంభకోణాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. అందుకే కేంద్రమంత్రి కొడుకుపై ఇంత పెద్ద నేరం మోపబడినా ప్రభుత్వం మిన్నకుండిపోయిందని అన్నారు. ఒక్క కాంగ్రెస్ నాయకుడు కూడా దీనిపై స్పందించకపోవడం వెనుక మర్మమేంటని ప్రశ్నించారు. పొద్దున లేస్తే కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు మీద విషం చిమ్మే బండి సంజయ్.. తన కొడుకు చేసిన నేరంపై ఏం సమాధానం చెబుతారని వేముల నిలదీశారు. తన కొడుకుపై వచ్చిన పోక్సో కేసుపై నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. పోక్సో కేసులో నిందితుడైన బండి భగీరథ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలని.. ఈ కేసులో రాజకీయ జోక్యం లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరపాలని.. బాధితురాలికి, ఆమె కుటుంబానికి తక్షణమే పూర్తిస్థాయి రక్షణ కల్పించాలి అని డిమాండ్ చేశారు.



న్యూస్ వార్
వార్తా పత్రిక

## "బహుజన స్వరం" బహుజనగళం"గ్రంధాలను ఆవిష్కరించిన ఇల్లెందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్.



విద్యా వారోత్సవాల్లో భాగంగా ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లలో బుధవారం "బహుజన స్వరం బహుజన గళం" గ్రంథాలను ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ ఆవిష్కరించారు. 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా అడ్మిషన్ పోస్టర్ల విడుదల చేసిన చైర్పర్సన్ దొడ్డ కిరణమిత్ర డానియల్ మాట్లాడుతూవిద్యార్థుల్లో సృజనాత్మకత పెంపొందించాలని అన్నారు. డిజిటల్ విద్యపై కలశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య అవగాహన కల్పించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో మూడవ రోజు కార్యక్రమాలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఇల్లందులో ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో కళాశాలలో పనిచేసిన డాక్టర్ గంజికుంట్ల రామారావు సంపాదకత్వంలో వెలువడిన "బహుజన స్వరం", "బహుజన గళం" అనే రెండు గ్రంథాలను ఇల్లందు మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర ఆవిష్కరించారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర మాట్లాడుతూ, కళాశాల విద్యార్థులు మరియు రచయితలు వెలువరించిన రచనలు ఈ ప్రాంత సాంస్కృతిక ప్రత్యేకతను ప్రతిబింబిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థి దశ నుంచే రచనా వ్యాసంగం అలవర్చుకోవడం అభినందనీయమని తెలిపారు. రచయితలు మరిన్ని పుస్తకాలను వెలుగులోకి తీసుకువచ్చి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్ ప్రక్రియలో భాగంగా రూపొందించిన కళాశాల అడ్మిషన్ పోస్టర్లను చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర, కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య అధ్యాపక బృందం కలిసి ఆవిష్కరించారు. కళాశాలలోని కంప్యూటర్ ల్యాబ్‌ను సందర్శించిన ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై. చిన్నప్పయ్య మాట్లాడుతూ, ఆధునిక యుగంలో ప్రతి ఒక్కరూ డిజిటల్ పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. శాస్త్ర సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులను విద్యార్థులు అందిపుచ్చుకొని తమ భవిష్యత్తును ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి. ప్రభాకర్ రావు, ఇల్లందు 20వ వార్డు కౌన్సిలర్ యం డి జాఫర్,డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వరరావు డాక్టర్ పి వెంకటేశ్వర్లు, డాక్టర్ యం వెంకటేశ్వరరావు, డాక్టర్ జి శేఖర్, టి రాజు, బి సరిత, టి సురేందర్, జి రామారావు, డి వెంకటేశ్వర్లు తదితరులుపాల్గొన్నారు.

## జి జి హెచ్, నర్సింగ్ ఆఫీసర్ స్వరూపరానికి ప్రతిష్టాత్మక సేవా సృజన పురస్కారం..



ఖమ్మం జి జి హెచ్ లో నర్సింగ్ ఆఫీసర్ పనిచేస్తున్న ఏ. స్వరూపా రాణి కీ ప్రతిష్టాత్మక "సేవా సృజన పురస్కారం-2026" ప్రదానం చేశారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం-2026 పురస్కరించుకుని తెలంగాణ నర్సెస్ అసోసియేషన్ (టి ఎన్. ఎ) ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో స్వరూప రాణి ఈ పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన కార్యక్రమంలో అవార్డును ప్రదానం చేశారు.?వైద్య రంగంలో స్వరూప రాణి అందిస్తున్న అంకితభావంతో కూడిన సేవలు, వృత్తి పట్ల ఆమెకున్న నిబద్ధతను గుర్తించి అసోసియేషన్ అవార్డు ను అందజేశారు."అవర్ నర్సెస్.. అవర్ ఫ్యూచర్.. ఎంపవర్డ్ నర్సెస్ సేవ్ లైవ్స్" అనే నినాదంతో జరిగిన ఈ 50వ వార్షికోత్సవ (గోల్డెన్ జూబ్లీ) వేడుకల్లో స్వరూప రాణి అవార్డును అందుకోవడం విశేషం.తెలంగాణ నర్సెస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి ఆదిలక్ష్మి, రాష్ట్ర కోశాధికారి శ్రీమతి స్వర్ణలత, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీమతి లలిత చేతుల మీదుగా స్వరూప రాణి ఈ పురస్కారాన్ని అందుకున్నారు.

**అభినందనలు వెల్లువ:-**

ఖమ్మం జిజిహెచ్ నర్సింగ్ ఆఫీసర్ స్వరూప రాణి కీ ప్రతిష్టాత్మక "సేవా సృజన పురస్కారం-2026" ప్రదానం చేయటం పట్ల పలువురు వైద్యులు అభినందించారు.వైద్య సేవా రంగంలో స్వరూప రాణి చేస్తున్న కృషి నర్సింగ్ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.స్వరూపా రాణి కీ అవార్డు రావడం పట్ల సహచర నర్సులు, సామాజిక కార్యకర్తలు అభినందించారు.ఈ సందర్భంగా స్వరూప రాణి మాట్లాడుతూ.. ఈ పురస్కారం తనపై బాధ్యతను మరింత పెంచిందన్నారు. భవిష్యత్తులో కూడా రోగులకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సీఎం,ఆర్ఎఫ్, చెక్కులు అందజేత

రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర సిఫారసు మేరకు ప్రభుత్వం నుంచి మంజూరైన జవీ=ఖీ సీఎం,ఆర్ఎఫ్, చెక్కులను బుధవారం ఆయన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఖమ్మం నగరం బుర్హాన్ పురంకు చెందిన శెట్టి ప్రవీణ్ కుమార్, ఇల్లెందు మండలం కట్టుగూడెం గ్రామానికి చెందిన రామలింగాచారి లు అనారోగ్యం తో చికిత్స పొంది సీఎం,ఆర్ఎఫ్, ద్వారా ఆర్థిక సాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆ మేరకు మంజూరైన రూ. 1,08,000 ల విలువైన చెక్కులను ఎంపీ రవిచంద్ర వ్యక్తిగత సహాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ బాధితులకు అందజేశారు.

# ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వము మరియు అధికారుల నిర్లక్ష్యాన్ని అరికట్టాలి

### మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి డిమాండ్

**భువనగిరి మే 13 (న్యూస్ వార్ )**

మునుగోడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఈరోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్‌ను కలిసి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా రైతుల తరపున వినతిపత్రం సమర్పించి, ప్రభుత్వం సకాలంలో ధాన్యం కొనుగోలు జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలలో "తాలు తూకం" పేరుతో రైతుల నుండి అధిక కిలోలు దోపిడీ జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విధమైన అక్రమాలను పూర్తిగా అరికట్టాలని, రైతులకు న్యాయం జరిగేలా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కొనుగోలు చేసిన ధాన్యానికి సంబంధించిన బస్తాల లోడింగ్, అన్‌లోడింగ్ ప్రక్రియను వేగవంతంగా నిర్వహించాలని, రైతులు రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండా చూడాలని కోరారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు.రైతులను "తాలు" పేరుతో ఇబ్బందులకు గురి చేయకుండా, వారి సమస్యలను పూర్తిగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్‌ను మాజీ ఎమ్మెల్యే కోరారు. రైతుల పక్షాన ఎల్లప్పుడూ పోరాడుతానని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.



# బడిబాట కార్యక్రమంలో జిల్లాకే ఆదర్శంగా నిలిచిన అల్లం దేవి చెరువు

**చౌటుప్పల్ మే 13 ( న్యూస్ వార్)**

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో జరిగిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జరిగిన విద్యా వారోత్సవాల్లో జిల్లా సర్పంచలు అందరు పాల్గొన్న ఈ కార్యక్రమంలో అల్లం దేవి చెరువు గ్రామంలో ఇ ఎల్ వి భాస్కర్ సహకారంతో నిర్మాణం అవుతున్న నూతన ప్రభుత్వ పాఠశాల భవనాన్ని అలాగే బడిబాట కార్యక్రమంలో గ్రామ ప్రజలతో కలిసి తీసుకున్న నిర్ణయాలను ప్రత్యేకంగా అభినందిస్తూ కలెక్టర్ గారి సమక్షంలో వీడియో ప్రదర్శించి మన గ్రామ అభివృద్ధిని జిల్లాలోని ఇతర గ్రామాలకు ఆదర్శంగా చూపించడం మన గ్రామానికి ఎంతో గర్వకారణమైన విషయమని, గ్రామ ప్రజలందరి సహకారం వల్లే ఇది సాధ్యమైందని ఈ సందర్భంగా గ్రామ ప్రజలందరికీ అల్లం దేవి చెరువు గ్రామసర్పంచి సుర్వి సౌజన్య రాజ్ గౌడ్ హృదయ పూర్వక అభినందనలు తెలియజేశారు అలాగే ఈ ఎల్ వి భాస్కర్ ఫౌండేషన్ సహకారంతో ఐదు గదులతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మింస్తున్నామని పాఠశాలలో నిర్వహించే ఐదువ తరగతి వరకు విద్యాబోధన కోసం ఐదుగురు టీచర్లు కేటాయించాలని డిఈఓ వినతిపత్రం అందచేశామని అందుకు వారు సానుకూలంగా స్పందించి తప్పకుండా పాఠశాలకు ఐదుగురు ఉపాధ్యాయులను కేటాయిస్తామని హామీ ఇవ్వడం జరిగిందిని కాబట్టి గ్రామంలో ఒకటి నుండి 5వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు అందరు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులకు పేరుపేరునా విజ్ఞప్తి చేస్తున్నామని అన్నారు



# సాధించాలనే పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తాం

### రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి

ఎంచుకున్న లక్ష్యాన్ని సాధించాలనే పట్టుదల ఉన్న వారిని ప్రోత్సహిస్తామని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం మండలంలోని స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ లో టామ్ కామ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, సింగరేణి సంస్థ ఏరియా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ, జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రవికృష్ణ, మండల తహశీల్దార్ సతీష్ కుమార్, టామ్ కామ్ సంస్థ మేనేజర్ అనిల్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, సరైన విద్య, నైపుణ్యత కలిగిన వారికి విదేశాలలో మంచి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విదేశాలలో ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, సరైన అర్హత కలిగిన వారికి ఆయా దేశాల భాష నేర్పించి ఉపాధి కల్పించడంలో టామ్ కామ్ సంస్థ మంచి పని చేస్తుందని తెలిపారు. జర్మనీ, జపాన్, ఇజ్రాయిల్ దేశాలతో పాటు గ్రీస్, యూరోప్ వంటి దేశాలలో అనేక ఉపాధి అవకాశాలు ఉన్నాయని, నైపుణ్యత, అనుభవం కలిగిన వారి కొరకు ఆయా దేశాలు సంప్రదిస్తున్నాయని తెలిపారు. అర్హత, నైపుణ్యత గల వారికి ఆయా దేశాలలో వారానికి 35 గంటల పని ఉంటుందని, దాదాపు 2 లక్షల రూపాయల వరకు వేతనం వస్తుందని తెలిపారు. ఈ క్రమంలో యువతకు ఉపాధి కల్పించడంలో మందమర్రి ప్రాంతంలో శిక్షణ కేంద్రం ప్రారంభించడం సంతోషంగా ఉందని, జూన్ 10వ తేదీ నుండి ఉదయం 4 గంటలు, సాయంత్రం 4 గంటలు శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నర్సింగ్, ప్లంబర్, ఎలక్ట్రీషియన్ వంటి అనేక రంగాలలో నైపుణ్యత గల అభ్యర్థుల కోసం అవకాశాలు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వం టామ్ కామ్ సంస్థకు 90 కోట్ల రూపాయలు అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మండలం నుండి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు వెళ్లాలని, చిత్తశుద్ధితో పనిచేసి డబ్బులు సంపాదించుకోవాలని, తమతో పాటు మరింత మంది అభివృద్ధి చెందే అవకాశం కల్పించి చేయూత అందించాలని తెలిపారు. మనం కష్టపడి సంపాదించి ఖర్చు పెడితే గౌరవం ఉంటుందని, కుటుంబాన్ని సక్రమంగా చూసుకోవచ్చని తెలిపారు. పారిశ్రామిక శిక్షణా సంస్థ, సింగరేణి సంస్థల ద్వారా అనేక మంది శిక్షణ పొంది, అప్రెంటిస్ పూర్తి చేసి అనుభవం పొందుతున్నారని, ఏకాగ్రతతో విదేశీ భాషను నేర్చుకొని విదేశాలలో పనిచేసే అవకాశం సంపాదించుకోవాలని తెలిపారు. ఈ క్రమంలో విదేశాలలో ఉన్న అవసరాలకు అనుగుణంగా అర్హత, ఆసక్తి గల అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని, యువత తమ వివరాలను నమోదు చేసుకొని శిక్షణ పొందాలని తెలిపారు. ఈ క్రమంలో విదేశాలలో పనిచేస్తున్న దేశ పౌరులతో మాట్లాడినప్పుడు తాను చేసే పనికి, వచ్చే జీతానికి సంతోషంగా ఉందని, తమ కుటు ంబాన్ని సంతోషంగా చూసుకుంటున్నామని తెలిపినట్లు వివరించారు.

Edited, Printed, Published & Owned by NATAVA KRISHNA RAO, Published from: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255, Telangana, Printed at: Krishna Publications, 10-74, Main Road, Chandoor, (Post &Mandal) Nalgonda 508 255,Telangana, Editor:NATAVA KRISHNA RAO, Cell: 9440991979,